# ఉద్ధరింపు

"చిన్నపల్లిలో పదహారు మంది హరిజనులను భూస్వాముల గూండాలు –"

"పాపం!"

"పెద్దపర్రులో ఎనిమిది మంది హరిజన స్త్రీలను ముగ్గురు భూస్వాములు –"

"పాపం ! పాపం!"

"మధ్యకుంటలో నాలుగు వందల హరిజన గుడిసెలకు నిప్పుపెట్టగా అయిదుగురు హరిజన వృద్ధులూ, ఇరవై ఇద్దరు హరిజన బాలబాలికలూ –"

"దారుణం ! దారుణం!"

"– భూస్వాములమీద కొడవళ్లతో తిరగబడి, ఇద్దరు భూస్వాములను చంపి, మరి ముగ్గురిని గాయపరిచి –"

"వాళ్లందరికీ ఉరిశిక్ష పడేటట్టు చూస్తాం! దేన్నయినా సహిస్తాంగానీ అరాచకాన్ని–"

***ముద్రణ : యువ, డిసెంబర్ 1977***